

www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | మంగళవారం, అక్టోబర్ 20, 2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:233 | పేజీలు: 8 | వెల: రూ.5/-

జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీనా?

- కేసు పెడితే ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు
- గంభీరావుపేట మండలంలో ఇద్దరు జర్నలిస్టులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు
- బీఆర్ఎస్ నేత డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై సిట్‌తో విచారణ జరపాలి

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేత డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఇద్దరు జర్నలిస్టులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. బాధిత జర్నలిస్టులను పరామర్శించిన ఆయన, వారికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా నిలిచి పోరాడుతుందని స్పష్టం చేశారు.గంభీరావుపేట మండలంలో భూ వివాదాలకు సంబంధించి పోలీసులు వ్యవహరించిన తీరుపై ఏక్ ధమ్ న్యూస్ రిపోర్టర్లు వార్తా కథనాలు ప్రచురించడంతో వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, స్థానిక ఎస్సై ఇద్దరు జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.ఈ ఘటనలో జర్నలిస్టులు తీవ్రంగా గాయపడ్డారని, ఒకరి చేయి విరిగినట్లు పేర్కొన్నారు. బాధితులు కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.నేరం చేయలేదని చెబుతున్న జర్నలిస్టులపై కేసులు నమోదు చేసి, ఇళ్ల తలుపులు పగలగొట్టి అంస్టులు చేసిన పోలీసులు.. తమపై దాడి జరిగిందని బాధితులు ఫిర్యాదు చేస్తే ఎందుకు స్పందించడం లేదని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. సామాన్యులకు ఒక న్యాయం, రాజకీయ నాయకులకు మరో న్యాయమా? ఇదేనా ప్రజాపాలన అంటూ ప్రభుత్వ తీరును విమర్శించారు. జర్నలిస్టులపై దాడి



➤ మిగతా 2వ పేజీలో..

ఘటనపై డీజీపీ సీవీ ఆనంద్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలు, డీకే బసు కేసులో ఇచ్చిన తీర్పు ఉన్నప్పటికీ పోలీసులు వాటిని పటించుకోకుండా వ్యవహరించారని ఆరోపించారు.పదేళ్లుగా ప్రజలకు వాస్తవాలను చేరవేసేందుకు ఏక్ ధమ్ న్యూస్ రిపోర్టర్లు కృషి చేస్తున్నారని, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా గుర్తింపు పొందిన పత్రికకు చెందిన జర్నలిస్టులపై ఇలాంటి ఘటన జరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు.



తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

ఎల్‌నినో ఎఫెక్ట్.. పొదుపు బాటలో ప్రభుత్వం!

- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు
- పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవం తంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యా లయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.పగటి వేళల్లో అత్య వసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏ సీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఇది ప్రకృతి వైపరీత్యం కాదు

- రైతుల కష్టాలకు ప్రభుత్వ అసమర్థతే కారణమన్న నిరంజన్ రెడ్డి
- శ్రీశైలంలో 70 టీఎంసీల నీరున్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడపడం లేదని ఆరోపణ





డిజిటల్ అరెస్ట్ పేరుతో భారీ మోసం

- డిజిటల్ అరెస్ట్ పేరుతో రిటైర్డ్ ఉద్యోగికి మోసం
- సీబీఐ, ఈడీ అధికారులమంటూ బెదిరింపులు

హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్‌లో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరిగిన భారీ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. 63 ఏళ్ల ఓ విశ్రాంత ఉద్యోగి నుంచి రూ. 29 లక్షలకు పైగా కాజేసిన కేసులో ఇద్దరు నిందితులను హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నగరానికే చెందిన మహమ్మద్ అష్ఫాక్ హుస్సేన్, అహ్మద్ నజీబ్ ఉద్దీన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకోగా, బెంగళూరుకు చెందిన సచిన్ అనే మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.దీంతో భయాందోళనకు గురైన బాధితుడు, ఆయన కుమార్తె విడతల వారీగా మొత్తం రూ. 29, 17,668లను నిందితుల ఖాతాలకు బదిలీ చేశారు. రూ. 68 మిలియన్ల మనీ లాండరింగ్ కేసులో ఆయనకు ప్రమేయం ఉందని, ఆధార్ వివరాలుడ, వేలిముద్రలు దుర్వినియోగం అయ్యాయని బెదిరించారు. అరెస్ట్ చేస్తామంటూ నకిలీ పత్రాలను పంపి, ఇది జాతీయ భద్రతకు సంబంధించిన వ్యవహారమని, ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు.

➤ మిగతా 2వ పేజీలో..

గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు

- దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం
- భద్రాద్రి జిల్లా అమ్మగారిపల్లి వద్ద ఆనకట్టను మంత్రి పరిశీలన

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్టను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ పరిశీలించారు.



➤ మిగతా 2వ పేజీలో..

అహోబిలంలో భారీ అగ్నిప్రమాదం

- నంద్యాల జిల్లా దిగువ అహోబిలంలో ఘటన
- ఆదివారం అర్ధరాత్రి ఆరు దుకాణాలు పూర్తిగా దగ్ధం




➤ మిగతా 2వ పేజీలో..

అమరావతి,(సామాన్యుడి అస్త్రం))

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం దిగువ అహోబిలంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ప్రమాదంలో ఆరు దుకాణాలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ప్రధాన ఆలయానికి ఎదురుగా ఉన్న బీగల ఆంజనేయస్వామి గుడికి వెళ్లే మార్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో మూడు బొమ్మల దుకాణాలు, ఒక శీతల పానీయాల దుకాణం, రెండు హోటళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

ఎల్ నినోపై క్యాబినెట్ సబ్ కమిటీ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కమిటీ చైర్మన్ బాధ్యతలు
- కమిటీలో మొత్తం ఆరుగురు మంత్రులకు చోటు
- కరవు పరిస్థితులను పర్యవేక్షించి ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న కమిటీ





హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో పరిస్థితులను సమీక్షించి, నివారణ చర్యలు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.ఈ సబ్ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహరించనుండగా, ప్రణాళికా శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు.రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది.

యెమెన్‌లో దారుణం

సైనిక శిబిరంపై క్షిపణి దాడిలో 25 మంది మృతి

ఇంటర్నెట్ న్యూస్, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

యెమెన్‌లో సోమవారం ఘోరమైన క్షిపణి దాడి చోటుచేసుకుంది. దేశ ఆగ్నేయ ప్రాంతంలోని షబ్వా ప్రావిన్స్‌లో గల ఒక సైనిక శిక్షణా శిబిరంపై జరిగిన ఈ దాడిలో కనీసం 25 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.



వందే భారత్ జోరు..

180 కి.మీ. వేగంతో దేశీయ రైలు పరుగులు!



➤ మిగతా 2వ పేజీలో..

న్యూఢిల్లీ,((సామాన్యుడి అస్త్రం)

భారత రైల్వేల ఆధునికీకరణలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దూసుకుపోతున్నాయి. పూర్తిగా దేశీయ సాంకేతికతతో రూపుదిద్దుకున్న ఈ సెమీ-హైస్పీడ్ రైళ్లు గంటకు 180 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని అందుకునే సామర్థ్యాన్ని విజయవంతంగా నిరూపించుకున్నాయి. అత్యాధునిక సౌకర్యాలు, మెరుగైన వేగంతో భారతీయ రైల్వేల ముఖచిత్రాన్నే మార్చేస్తున్న ఈ రైళ్లు.. 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో కీలక ముందడుగుగా నిలుస్తున్నాయి.

జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీనా?

మొదటి పేజి తరువాయి

జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ అంశంపై సిట్ ద్వారా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.చెయ్యని నేరానికి జర్నలిస్టుల మీద అక్రమ కేసులు నమోదు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసిస్తున్నారన్నారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భూ తగాదాల్లో పోలీసులు తలదూర్చిన విషయమై ఏక్ ధమ్ న్యూస్ రిపోర్టర్లు కథనాలు ప్రచురించినందుకు అక్రమ కేసులు నమోదు చేసి గంభీరావు పేట ఎస్ఐ ఇద్దరు జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఏ నేరం చేయకపోయినా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి,ఇంటి తలుపులు పగలకొట్టి ఆ జర్నలిస్టులను పోలీసులుఅరెస్టు చేశారని, బాధిత జర్నలిస్టులు కేసు పెడితే ఏమాత్రం పట్టించుకోలేదని ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.సామాన్యులకు ఒక న్యాయం,రాజకీయ నాయకులకు ఇంకో న్యాయమా? ఇదేనా ప్రజా పాలన అంటే? అని ప్రశ్నించారు. డీజీపీ సీవీ ఆనంద్ ఈ



విషయం గురించి ఎందుకు పట్టించుకోవడం లేదు? అని అన్నారు. ఎస్ఐ ఎవరి ఆదేశాల మేరకు జర్నలిస్టులపై దాడి చేశారో తెలియాలి. నిష్పాక్షపాతంగా, పారదర్శకంగా విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.అవసరమైతే కేసును సీఐడీకి అప్పగించాలి లేదా సిట్ ఏర్పాటు చేసి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

సిట్ ఏర్పాటు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

జర్నలిస్టులపై దాడి వెనుక ఎవరున్నారు? ఎస్సై ఎవరి ఆదేశాల మేరకు వ్యవహరించారు? అనే అంశాలపై నిష్పాక్షికంగా, పారదర్శకంగా విచారణ జరపాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. అవసరమైతే కేసును సీఐడీకి అప్పగించాలని లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో కర్ల రాజేష్ పోలీసుల చేతిలో ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆరోపిస్తూ, ఇప్పుడు మరో దళిత జర్నలిస్టుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని విమర్శించారు. పోలీసుల దాడిలో జర్నలిస్టుల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. బాధిత జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'..

మొదటి పేజి తరువాయి

నవంబర్ 15 నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

వచ్చే ఏడాది జూన్ నాటికి రతన్ టాటా రేడియల్ రోడ్డు ప్రారంభం లక్ష్యం

పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లుండాలని సూచన

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' కేవలం ఒక వ్యాపార సదస్సు మాత్రమే కాదని, ఇది తెలంగాణ రాజకీయ, ఆర్థిక



ముఖచిత్రాన్ని మార్చే ఒక చరిత్రాత్మక వేదిక అని ఉద్ఘాటించారు. సదస్సు విజయవంతం కోసం ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి ఇబ్రహీంపట్నంలో నూతనంగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించారు. అనంతరం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ ప్రాంగణంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (నిమ్) క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాల్లో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, కాలె యాదయ్య, డీజీపీ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ సృష్టించిన కరవు: నిరంజన్ రెడ్డి

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని పెద్దగూడెం తండాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పర్యటించిన ఆయన, ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కరవని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా స్థానిక రైతులతో నిరంజన్ రెడ్డి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఎల్ నినో పేరు చెప్పి ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టాలను వెంటనే అంచనా వేసి, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, పాలమూరు, కల్వకుర్తి పంపులను ప్రభుత్వం నడపడం లేదని ఆరోపించారు. విద్యుత్ సరఫరాపై ప్రభుత్వానికి కనీస అవగాహన లేకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో సుమారు 2.5 కోట్ల మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. నష్టపరిహారం అందేవరకు రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

డిజిటల్ అరెస్ట్ పేరుతో భారీ మోసం

మొదటి పేజి తరువాయి

అరెస్ట్ చేస్తామంటూ నకిలీ పత్రాలను పంపి, ఇది జాతీయ భద్రతకు సంబంధించిన వ్యవహారమని, ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. దీంతో భయాందోళనకు గురైన బాధితుడు, ఆయన కుమార్తె విడతల వారీగా మొత్తం రూ. 29,17,668లను నిందితుల ఖాతాలకు బదిలీ చేశారు.నిందితులు తమ మ్యూల్ బ్యాంకు ఖాతాలను ఈ మోసానికి ఉపయోగించారని, బాధితుడి నుంచి వచ్చిన సొమ్మును విత్‌డ్రా చేసి, ఎవరికీ



అనుమానం రాకుండా క్యాష్ డిపాజిట్ మెషీన్ల ద్వారా వివిధ ఖాతాల్లో జమ చేశారని అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ఉ సిట్) ఎం. శ్రీనివాసులు తెలిపారు. అనంతరం ఆ మొత్తాన్ని యూఎస్‌డీటీ (క్రిప్టో కరెన్సీ) రూపంలోకి మార్చి, నిందితులు తమ కమీషన్ తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వాట్సాప్ ద్వారా సచిన్‌తో చేతులు కలిపి ఈ నేరానికి పాల్పడినట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐటీ చట్టం, భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఎల్ నినోపై క్యాబినెట్ సబ్ కమిటీ

మొదటి పేజి తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలకు ప్రాధాన్యత ఇవ్వనుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తుంది.నైరుతి రుతుపవనాల సమయంలో రాష్ట్రంలో 17 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో అనేక మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కరవు నివారణ చర్యలపై దృష్టి సారించి, ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు) తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనుంది. నీటి లభ్యత, తాగునీటి సరఫరాపై నిరంతర సమీక్షలు నిర్వహించనుంది. జల సంరక్షణకు ప్రాధాన్యం, ఇంకుడు గుంతలు, ఊట కుంటల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించనుంది. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనుంది. వేసవికి ముందే గ్రామీణ నీటి సమస్యల గుర్తింపు, పరిష్కారానికి



ప్రణాళికలు సిద్ధం చేయనుంది. అలాగే ఎల్ నినో ప్రభావంపై ఎప్పటికప్పుడు సమీక్షించి.. రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ సిఫారసులు చేయనుంది.

అహోబిలంలో భారీ అగ్నిప్రమాదం.. రూ.50 లక్షల ఆస్తి నష్టం

మొదటి పేజి తరువాయి

బాధితుల అంచనా ప్రకారం సుమారు రూ.50 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లింది.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమీపంలోని హోటళ్లలో ఉన్న గ్యాస్ సిలిండర్లను సకాలంలో బయటకు తరలించడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు



మొదటి పేజి తరువాయి

సూపర్ ఎల్‌నినోతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తుమ్మల వ్యాఖ్య

వర్షాలు తగ్గితే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం

దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు.వర్షాలు తగ్గి భూగర్భజలాలు పడిపోయే పరిస్థితి ఏర్పడితే వ్యవసాయంతో పాటు తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. నీటి లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తుమ్మల సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. గోదావరి నీటిని నిల్వ చేసే ప్రయత్నాల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

యెమెన్‌లో దారుణం



మొదటి పేజి తరువాయి

ఘటనలో 25 మంది సైనికులు మృతి, 30 మందికి పైగా గాయాలు

షబ్వా ప్రావిన్స్‌లో ఘటన, హౌతీల పనేనని ప్రభుత్వ వర్గాల అనుమానం

ప్రభుత్వ దళాలు, హౌతీల మధ్య తీవ్ర పోరు నేపథ్యంలో ఈ దాడి

'షిన్హువా' కథనం ప్రకారం.. జర్డాన్ జిల్లాలోని అల్-ఆలం సైనిక స్థావరంలో గల శిక్షణా శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని మూడు క్షిపణులు దూసుకొచ్చాయి. ఈ దాడి జరిగినట్లు ప్రభుత్వ సైనిక అధికారి ఒకరు ధ్రువీకరించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టతరంగా మారిందని స్థానిక వైద్య వర్గాలు వెల్లడించాయి. సహాయక బృందాలు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం షబ్వాలోని ఆసుపత్రులకు తరలిస్తున్నాయి.ఈ ఘాతుకం వెనుక హౌతీ గ్రూప్ హస్తం ఉందని ప్రభుత్వ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఈ దాడికి తామే బాధ్యులమని హౌతీలు ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఈ సైనిక స్థావరాన్ని అంతర్జాతీయ గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వ దళాలతో పాటు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ బలగాలు వినియోగిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా ప్రభుత్వ దళాలకు, హౌతీలకు మధ్య పోరు ఉధృతమైన నేపథ్యంలో ఈ దాడి జరగడం గమనార్హం.

వందే భారత్ జోరు..

మొదటి పేజి తరువాయి

గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటున్న దేశీయ సెమీ హైస్పీడ్ రైళ్లు

2019లో ప్రారంభమై.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 160కి పైగా రైళ్ల సేవలు

ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ లక్ష్యాలకు ప్రతీకగా నిలుస్తున్న వందే భారత్

చైర్ కార్, స్లీపర్ వెర్షన్లపై విజయవంతంగా పూర్తయిన హైస్పీడ్ ట్రయల్స్

భారత రైల్వేల భవిష్యత్ తరానికి పునాదిగా ఈ రైళ్లను అభివర్ణించిన ప్రధాని మోదీ

2019 ఫిబ్రవరిలో న్యూఢిల్లీ-వారణాసి మధ్య తొలి వందే భారత్ సేవలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తూ ఈ రైళ్ల నెట్‌వర్క్‌ను విస్తరించారు. ప్రస్తుతం దేశంలోని ముఖ్యమైన కారిడార్లలో 160కి పైగా వందే భారత్ రైళ్లు సేవలందిస్తున్నాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు, ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణ అనుభూతిని అందించడం వీటి ప్రత్యేకత.ఇటీవల మధుర-నాగ్‌డా, కోటా-నాగ్‌డా వంటి సెక్షన్లలో రైల్వే భద్రతా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన హైస్పీడ్ ట్రయల్స్ విజయవంతమయ్యాయి. ఈ పరీక్షల్లో చైర్ కార్, స్లీపర్ వెర్షన్ రైళ్లు గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైళ్ల బ్రేకింగ్ వ్యవస్థ, రైడ్ క్వాలిటీ, ఇతర భద్రతా ప్రమాణాలను నిశితంగా పరిశీలించారు. అయితే, ట్రాక్ పరిస్థితులు, భద్రతా అనుమతుల ఆధారంగా వీటి కార్యాచరణ వేగాన్ని గంటకు 160 కిలోమీటర్ల వరకు పరిమితం చేస్తున్నారు.

సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో వేగం పెంచండి

అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 19 (సామాన్యుడి అస్త్రం)



ఎస్సీ, ఎస్టీ వర్గాలఅభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించిన సబ్ ప్లాన్ నిధులనుపూర్తిస్థాయిలో వినియోగించడానికి వేగం పెంచాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. కేటాయింపులకు తగ్గట్టు నిధుల వ్యయాన్ని వేగవంతం చేయడంతోపాటు నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను() మరింత పటిష్టం చేసేందుకు ఆర్థిక శాఖలో సంస్కరణలు, ఆదాయ వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు.సచివాలయంలో సోమవారం ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ ప్రోగ్రెస్ సబ్ ప్లాన్ అమలు, శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, రాష్ట్ర ఆర్థిక నిర్వహణకు సంబంధించిన అంశాలను రివ్యూ చేశారు. కేటాయించిన నిధులు నిర్దేశిత లక్ష్యాలకు తగ్గట్టు ఖర్చయ్యేలా సంబంధిత శాఖలు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. జనాభా ప్రాతిపదికన కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సమర్థవంతంగా ఉపయోగపడేలా శాఖలవారీగా వ్యయ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలతో ఆర్థిక శాఖ అధికారులు ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి, ఖర్చుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు ముందుగా ఖర్చులో ఎక్కువ గ్యాప్ ఉన్న వ్యవసాయం, వైద్యం, ఇంధనం, పురపాలక, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమం, పరిశ్రమలు, గిరిజన సంక్షేమ, తరువాత క్రమంలో ఇతర శాఖల కార్యదర్శులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖలకు కేటాయించిన నిధులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, మిగిలిన నిధుల వినియోగానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించి, నివేదిక రూపొందించాలని సూచించారు.

ఆర్థిక నిపుణుల సేవలు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతోపాటు, అదనపు ఆదాయ మార్గాలను గుర్తించాలని అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి దిశానిర్దేశం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ.. వ్యయ నియంత్రణ, నిధుల సద్వినియోగం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరుల లభ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆర్థిక నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించేందుకు అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు, ఆర్థిక రంగ నిపుణుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో ఫైనాన్స్, ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ సిక్తా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల భూ సమస్యలకు పరిష్కారం



తెలంగాణలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం.. రైతులకు భూహక్కులు కల్పించడమే లక్ష్యం!


హైదరాబాద్:(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. భూ భారతి, పనితీరుపై సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన =నిర్వహించారు. రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడంతో పాటు భూ రికార్డుల నిర్వహణలో పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులకు చట్టబద్ధమైన భూహక్కులు కల్పించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.మ్యాప్‌లు చూడండిరాష్ట్రంలో గత 34 నెలల్లో 12,40,366 మంది రైతులకు పట్టాదారు పాస్‌బుక్స్ జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 5,68,858 పాస్‌బుక్స్ పంపిణీ చేసినట్లు వివరించారు. భూములపై స్పష్టమైన హక్కులు కల్పించేందుకు =వ-ాబతీజవఎ ప్రక్రియ కీలకమని పేర్కొన్నారు. భూమిని సాగు చేస్తున్నవారిని గుర్తించి, అర్హతల ఆధారంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నారాయణపురంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూహక్కులు కల్పించినట్లు ఉదాహరణగా వివరించారు.అలాగే, సూర్యాపేట జిల్లాలోని 15 గ్రామాల్లో సుమారు 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు పట్టాలు అందించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్స్ ద్వారా రైతులకు దీం పొందడం సులభతరం కావడంతో పాటు రైతు భరోసా వంటి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భూమికి సంబంధించిన రికార్డులు స్పష్టంగా ఉండటం వల్ల రైతులు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గుతాయని, భూ హక్కులపై అనిశ్చితికి పరిష్కారం చూపవచ్చని వివరించారు.ప్రస్తుతం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో =వ-ాబతీజవఎ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. భూ హక్కుల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భూ భారతి అమలులో క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, రైతులకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందించాలని ఆదేశించారు. భూ రికార్డుల సవరణ, భూహక్కుల గుర్తింపు, పాస్‌బుక్స్ పంపిణీ వంటి అంశాల్లో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.రైతులకు భూమిపై చట్టబద్ధమైన హక్కులు కల్పించడం, వివాదాలను తగ్గించడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులకు అందించడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. అయితే, భూ వివాదాల పరిష్కారంలో =వ-ాబతీజవఎ ఫలితాలు, అధికారిక రికార్డుల పరిశీలన, అర్హతల నిర్ధారణ కీలకంగా ఉండనున్నాయి. ఈ చర్యలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు వేగంగా అమలవుతాయన్నది రైతుల్లో ఆసక్తి కలిగిస్తోంది.

ప్రొఫెషనల్స్‌ను భాగస్వామ్యం చేయాలి

పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి ఏఐపీసీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్‌తో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 19 (సామాన్యుడి అస్త్రం)



రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను(ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రొఫెషనల్స్‌ను కూడా భాగస్వామ్యం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి(అన్నారు. సీఎంని సోమవారం ఎంసీహెచ్ఆర్డీ కేంద్రంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ) చైర్మన్ మధుయాష్కీ గౌడ్మర్యాదపూర్వకంగా కలిశారు. మ్యాప్‌లు చూడండిఏఐపీసీ చైర్మన్‌గా బాధ్యత లు చేపట్టిన మధుయాష్కీ గౌ డ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సదర్భంగా వారి రువురు రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, సంక్షేమ పథకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆర్థిక పరిస్థితి, గత ప్రభుత్వంలో చేసిన సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల పై వడ్డీ భారం తదితర అం శాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం.

ఒక్క చుక్క రక్తమైనా ధారపోశారా..?



హైదరాబాద్: (సామాన్యుడి అస్త్రం)

దేశం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు ఒక్క చుక్క రక్తమైనా ధారపోశారా? కాంగ్రెస్ పార్టీ చరిత్రే త్యాగాలకు నిదర్శనం అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. చార్మినార్ వద్ద నిర్వహించిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్ఫూర్తిని గుర్తుచేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమగ్రత కోసం కాంగ్రెస్ నాయకులు చేసిన సేవలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.మ్యాప్‌లు చూడండిమాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని మహేశ్ కుమార్ గౌడ్ కొనియాడారు. దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. 18 ఏళ్లకే యువతకు కల్పించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరణకు ఆయన తీసుకున్న నిర్ణయాలు పునాది వేశాయని పేర్కొన్నారు. నేటి వినియోగం వెనుక ఆయన దూరదృష్టి కూడా ఉందని అన్నారు. చార్మినార్‌తో రాజీవ్ గాంధీకి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీ చరిత్ర త్యాగాలతో ముడిపడి ఉందని చెబుతూ ఇందిరా గాంధీ, సోనియా గాంధీ సేవలను ఆయన ప్రస్తావించారు. దేశం కోసం తన రక్తపు బొట్టునైనా ధారపోస్తానని చెప్పిన ఇందిరా గాంధీ, ప్రధానమంత్రి పదవిని చేపట్టకుండా త్యాగం చేసిన సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి ఆదర్శమని పేర్కొన్నారు. మరోవైపు, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యక్ష పాత్ర లేని బీజేపీ నేడు దేశభక్తి గురించి మాట్లాడుతోందని విమర్శించారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల చరిత్రను ప్రజల మదిలో నుంచి చెరిపివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో లో కాంగ్రెస్ పార్టీ పాత్రను యువత తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగబద్ధ సంస్థలపై ఒత్తిడి పెరుగుతోందని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. దీర్ఘకాలం అధికారంలో కొనసాగాలనే లక్ష్యంతో కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని, మతం, కులం పేరుతో ఓటర్ల జాబితాల నుంచి పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశాలపైపరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు దేశం కోసం ఏం త్యాగం చేశారని ప్రశ్నిస్తూ, కాంగ్రెస్ పార్టీ త్యాగాల చరిత్రను విస్మరించలేరని వ్యాఖ్యానించారు.పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని టీపీసీసీ అధ్యక్షుడు హామీ ఇచ్చారు. రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ దేశ ఐక్యత, సమగ్రత, వం పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్ఫూర్తితో మతసామరస్యం, సామాజిక ఐక్యతను కాపాడాలని నాయకులు పిలుపునిచ్చారు. మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.

రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం రేవంత్ దసరా శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం విజయదశమి శుభాకాంక్షలు చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీక అని వెల్లడి ప్రతి ఒక్కరికీ అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని ఆకాంక్ష

హైదరాబాద్, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

జమ్మి ఆకులను బంగారంగా భావించడం మన సంప్రదాయమన్న సీఎం
రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయదశమి శు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన ఈ పండుగతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో ధైర్యం, ధర్మ నిష్ఠ, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు విశిష్ట స్థానం ఉందని అన్నారు. పండుగనాడు జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం మన ప్రత్యేక సంప్రదాయమని గుర్తు చేశారు.వీరితో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కూడా వేర్వేరు ప్రకటనల్లో రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం



హైదరాబాద్, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని, చివరి అర్హుడైన లబ్ధిదారుడికి కూడా న్యాయం జరిగే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం కూసుమంచి మండలానికి చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఆకర్షణీయమైన ప్రకటనలు, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వాల తరహాలో కాకుండా, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. నగరంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాల్లో నివసించే అర్హులైన పేద కుటుంబాలకు కూడా విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.30 లక్షల నుంచి 2.40 లక్షల వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఆర్థికపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయబోదని మంత్రి స్పష్టం చేశారు. మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఎన్ని విడతలు అవసరమైనా పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు.

పక్షపాతం లేకుండా పారదర్శకతకు పెద్ద పీట

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, మంజూరులో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల ద్వారా పేదలు, రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా పండు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, హౌసింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..

మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన
స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు.కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసిందితమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది.

సంక్షేమం, అభివృద్ధే
కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం..
మహిళలకు ఉచిత బస్సు.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్
-- రాష్ట్రంలో 70 వేల ఉద్యోగాల భర్తీ..
ప్రైవేటులో ఉద్యోగాల కల్పన
-- నియోజకవర్గ అభివృద్ధి పార్టీలకు అతీతంగా చేస్తాం
-- కరెంటు, నీటిని పొదుపుగా వాడాలి..
విపత్తును ఎదుర్కోవాలంటే ప్రజల సహకారం తప్పనిసరి
-- ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



హైదరాబాద్, అక్టోబర్ 19,(సామాన్యుడి అస్త్రం)

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పని చేస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడలోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా నియోజకవర్గ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోనే గొప్ప పథకం కింద రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కొంతమంది అవగాహన లేకుండా లేవగానే అర్థరహిత విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.ఇప్పటివరకు రాష్ట్రంలో 70 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడం జరిగిందని, ప్రైవేటు రంగంలో కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాల నియామకం చేశామని చెప్పారు. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పార్టీలకు అతీతంగా జరుగుతుందని స్పష్టం చేశారు.భూపాలపల్లి, పెద్దపల్లి, ముఖ్యంగా మంథని ప్రాంత ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. సమృద్ధిగా వర్షాలు లేకపోవడంతో నీరు, కరెంటు సమస్య దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉందని అన్నారు. అందువల్ల నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని కోరారు. భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో వనరులను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అందరూ చేదోడువాదోడుగా ముందుకు వెళ్లాలని, ప్రజలందరి సహకారంతోనే ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవచ్చని తెలిపారు.

ఎల్ నినో ముప్పును ఎదుర్కొనేందుకు సన్నద్ధత



కందిపప్పు, పామాయిల్, చక్కెర, చింతపండు, కారం పొడి కూడా..
పరిశీలిస్తున్నామన్న మంత్రి ఉత్తమ్
రాష్ట్రంలో 14 నెలలపాటు ఆహార భద్రత

అక్టోబర్ 19 (సామాన్యుడి అస్త్రం)

ఎల్ నినో(ప్రభావంతో తలెత్తే వర్షాభావం, పంట నష్టాలు, ఆహార ధరల పెరుగుదలను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతున్నదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖల మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి() తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థపై ఆధారపడిన 3.42 కోట్ల ప్రజల ఆహార భద్రతకు(భరోసా కల్పించేలా, 14 నెలల వరకు వారి అవసరాలను తీర్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. ధరల పెరుగుదల వల్ల పేద కుటుంబాలపై పడే భారాన్ని తగ్గించేందుకు రేషన్ వ్యవస్థ ద్వారా గోధుమపిండితోపాటు ఎంపిక చేసిన నిత్యావసర వస్తువులను అందించే అవకాశాన్ని మంత్రి పరిశీలించారు. గోధుమపిండి, కందిపప్పు, పామాయిల్, చక్కెర, చింతపండు, కారం పొడి తదితర వస్తువుల పంపిణీ అంశం సమీక్షలో చర్చకు వచ్చింది.సబ్సిడీ ధరలకు అందించడంతోపాటు వివిధ పంపిణీ విధానాలకు సంబంధించిన వ్యయ అంచనాలను అధికారులు సమర్పించారు. లబ్ధిదారులకు అందించాల్సిన పరిమాణాలు, సరుకుల సేకరణ, ప్రభుత్వంపై పడే ఆర్థిక భారాన్ని సమగ్రంగా లెక్కించాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. ఈ వివరాల తో ప్రతిపాదన సిద్ధం చేసిన అనంతరం పంపిణీ పై నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

నెలకు 2.38 లక్షల టన్నుల బియ్యం

రాబోయే వ్యవసాయ సీజన్లలో వర్షపాతం తగ్గినా రేషన్ సరఫరాలకు అంతరాయం కలగకుండా ధాన్యం సేకరణ, బియ్యం నిల్వల నిర్వహణకు ముందుగానే కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. రానున్న వరి పంట దిగుబడిపైనే పూర్తిగా ఆధారపడకుండా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని ప్రజాపంపిణీ వ్యవస్థ, ఇతర సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం కింద మధ్యాహ్న భోజనం తదితర అవసరాలకు కలిపి నెలకు సుమారు 2.38 లక్షల టన్నుల బియ్యం అవసరమని మంత్రి ఉత్తమ్ తెలిపారు.ఈ లెక్కన వార్షిక అవసరం 28.56 లక్షల టన్నులుగా ఉందని ఆయన అన్నారు. 2026 అక్టోబర్ 16 నాటికి రాష్ట్రంలోని బఫర్ గోదాముల్లో 9.64 లక్షల టన్నుల బియ్యం అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. ఇందులో కేంద్ర పూల్, ఇతర సంక్షేమ పథకాల కింద 3.50 లక్షల టన్నులు, రాష్ట్ర పూల్ కింద 6.14 లక్షల టన్నులు ఉన్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్), ఇతర గుర్తించిన సరఫరాల ద్వారా మరో 18.39 లక్షల టన్నుల బియ్యం అందాల్సి ఉందన్నారు.ప్రస్తుత నిల్వలు, అందాల్సిన బియ్యం కలిపితే మొత్తం లభ్యత 28.03 లక్షల టన్నులకు చేరుతుందని అధికారులు అంచనా వేశారు. ఈ పరిమాణం ప్రజాపంపిణీ, ఇతర సంక్షేమ పథకాల అవసరాలకు సుమారు 11.7 నెలలపాటు, అంటే 2027 సెప్టెంబర్ వరకు సరిపోతుందని వారు వివరించారు.మిల్లర్లు, ఇతర వనరుల నుంచి రావాల్సిన బియ్యం నిర్ణీత గడువులోగా ప్రభుత్వ గోదాములకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాలతో భవిష్యత్తులో పంటలు దెబ్బతిన్నా లక్షలాది కుటుం బాల ఆహార భద్రతకు భంగం కలగకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. సమీక్షలో పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అతివేగంతో చెట్టును ఢీకొట్టి... మేడ్చల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

అతివేగంతో చెట్టును ఢీకొట్టిన బైక్
ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి
మృతులు కాస్మోస్, సుమిత్ గా గుర్తింపు
ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన సీసీటీవీలో రికార్డ్

హైదరాబాద్, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్ నగర శివారులోని మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతివేగంతో ప్రయాణిస్తున్న ఓ బైక్ అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీటీవీ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి.మృతులను కాస్మోస్ (26), సుమిత్ (29)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ ఆదివారం రాత్రి బైక్‌పై అలియాబాద్ చౌరస్తా నుంచి గ్రామం నివాసానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో బైక్ అత్యంత వేగంగా వెళుతున్నట్లు సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా కనిపిస్తోంది. వేగం అదుపుకాకపోవడంతో బైక్ చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు యువకులిద్దరూ గాలిలోకి ఎగిరి కిందపడటంతో, తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో

ఫ్యూచర్ సిటీ భద్రత

కొత్త పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
ఎన్ఐయూఎం ప్రాంగణానికి శంకుస్థాపన..
రూ. 200 కోట్లతో నిర్మాణం



హైదరాబాద్, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతున్న 'భారత్ ఫ్యూచర్ సిటీఅభివృద్ధిలో సోమవారం రెండు కీలక ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి. రంగారెడ్డి జిల్లా) ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్(ను సీఎం రేవంత్ రెడ్డి() లాంఛనంగా ప్రారంభించారు. ఏఐ సాంకేతికతో(ఈ పోలీస్ కమిషనరేట్ పనిచేయనుంది. అదేవిధంగా, ఫ్యూచర్ సిటీ పరిధిలోనే రూ. 200 కోట్లతో చేపడుతున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం) నూతన ప్రాంగణ నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.పర్యావరణ అనుకూలమై 'నెట్ జీరో' డిజైన్‌తో ఇది రూపుదిద్దుకోనున్నది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నాల్గో నగరంగా రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన భద్రత, సుస్థిర పట్టణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన 2028 జూన్ 2 నాటికి ఎన్ఐయూఎం ప్రాంగణ నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రారంభించుకుందామని అధికారులను ఆదేశించారు.అంతకు ముందు సీఎం రేవంత్‌రెడ్డియంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎం పీలు వేం నరేందర్ రెడ్డి, మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకరయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, డీజీపీ సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి పాల్గొన్నారు. వేగవంతంగా పోలీస్ సేవలుశాంతిభద్రతల పరిరక్షణ, నేరా ల నియంత్రణ, వేగవంతమైన పో లీసు సేవలు అందించడమే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ అందుబాటులోకి తెచ్చారు. ఆధునిక పోలీసిం గ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ ఆధారాల విశ్లేషణ, పర్మిటివ్ పోలీసింగ్, మహిళల భద్రతకు ప్రత్యే క ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పటికే 210 మంది కి పైగా సిబ్బంది ఏఐ ఛాంపియన్స్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిసరాలు, ఓఆర్ఆర్ వెలుపలి పారిశ్రామికవాడలు, ఏఐ సిటీ, స్కిల్ యూనివర్సిటీ, మెడి కల్ సిటీ వంటి విభాగాలు ఈ కమిషనరేట్ పరిధిలోకి వ స్తాయి. ప్రాంత విస్తరణకు తగ్గట్టు నూతన జోన్లు, డివిజన్లు, మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.

16 ఏండ్ల నాటి జాతీయ హామీ సాకారం

పట్టణ నిర్వహణ, కార్యాచరణ ఆధారిత పరిశోధన రంగాల్లో జాతీయ స్థాయి అత్యుత్తమ కేంద్రంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం) ఆవిర్భవించనుంది. 2009లో నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ కింద ఎంపికైన ఈ ప్రాజెక్టుకు.. ప్రస్తుత ప్రభుత్వం 20 ఎకరాల ఉచిత భూమి ని కేటాయించడంతో 16 ఏండ్ల నాటి హామీ నెరవేరింది. రూ.200 కోట్లతో వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాంగణ నిర్మా ణం తెలంగా ణ ఆవిర్భావ దినోత్సవమైన 2028 జూన్ 2 నాటికి పూర్తి చేసి, ప్రారంభించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతం చేయండి

భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026' ఏర్పాట్లను అంతర్జాతీయ స్థాయిలో చేపట్టాలని, పనులను వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 'మీ పెట్టుబడు లకు మాది భరోసా' అనే నినాదంతో యంగ్ ఇండి యా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఈ సదస్సు జరగనుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలను ఆకట్టుకునేలా ఏర్పాట్లు ఉండాలని, నవంబర్ నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు.నిర్దేశిత గడువు కంటే 15 రోజుల ముందే బహిరంగ ప్రాంగణ పనులను నవంబర్ 15లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పర్యవేక్షణకు అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' ఒక వ్యాపార సదస్సు మాత్రమే కాదని.. రాష్ట్రీయ రాజకీయ, ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే చారిత్రక వేదిక కానుందని సీఎం పేర్కొన్నారు.

ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ మల్లికార్జున్‌కు రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు

చార్మినార్ వద్ద ఘనంగా అవార్డు ప్రదానోత్సవం.. ఏటా వివిధ రంగాల నిష్ణాతులకు పురస్కారాలు

హైదరాబాద్, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)



దేశంలో కంప్యూటర్, సమాచార సాంకేతిక రంగాల అభివృద్ధికి విశేష కృషి చేసిన గొప్ప నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కొనియాడారు. సోమవారం చారిత్రాత్మక చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 36వ రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన నిష్ణాతులను గుర్తించి ప్రతి సంవత్సరం ఈ అవార్డుతో సత్కరిస్తున్నారు. ఈసారి ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ మల్లికార్జున్‌కు రాజీవ్ గాంధీ సద్భావన అవార్డును ప్రదానం చేశారు. ఇప్పటివరకు మొత్తం 36 మందికి ఈ పురస్కారాన్ని ప్రదానం చేయగా, ఈ ఏడాది డాక్టర్ మల్లికార్జున్‌ను ఎంపిక చేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలమైన రాజకీయ శక్తిగా కొనసాగుతోందని, ప్రతిపక్షాలకు దీటుగా నిలుస్తోందని అన్నారు.మాజీ పీసీసీ అధ్యక్షుడు వి. హనుమంతరావు మాట్లాడుతూ.. ప్రజల్లో ధైర్యం నింపే శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గీతారెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు అంజన్ కుమార్ యాదవ్, ఫిరోజ్ ఖాన్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, రంగా రెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి, శ్యామ్ మోహన్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, జి. కన్నయ్యలాల్, జి. ఆనంద్, పి. రాజేష్ కుమార్, రాహుల్, గోపిశెట్టి రాఘవేంద్రరావు, ముజాహిద్ హుస్సేన్, బి. వెంకటేష్ ముదిరాజ్, శ్యామ్ రావు ముదిరాజ్, మహమ్మద్ సైఫుల్లా, మూతి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి



హైదరాబాద్, అక్టోబర్19: (సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.34 నెలల్లో 12,40,366 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు వివరించారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 5,68,858 పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ - సర్వేతో పరిష్కారమని పేర్కొన్నారు. సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నామని అన్నారు. నారాయణ పురంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూహక్కులు కల్పించామని సోదాహరణంగా వివరించారు.సూర్యాపేట జిల్లాలోని 15 గ్రామాల్లో 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు పట్టాలు అందించామని తెలిపారు. పాస్ పుస్తకాలతో రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా సహా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో రీ-సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. భూ హక్కుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

34 నెలల్లో 12.4లక్షల పాసు పుస్తకాలు ఇచ్చాం

భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 5,68,858, ఈ చట్టానికి ముందు 6,71,508 పాసు పుస్తకాలు ఇచ్చామని తెలిపారు. మొత్తం ఈ 34 నెలల్లో 12,40,366 పాసు పుస్తకాలను రైతులకు అందించామని చెప్పారు. ప్రజలకు మెరుగైన, పారదర్శక రెవెన్యూ సేవలు, రైతులకు చట్టబద్ధమైన భూ హక్కులు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. సోమవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా రీ-సర్వే ద్వారా పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ఇప్పటికే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం రెవెన్యూ గ్రామంలో రీ-సర్వే నిర్వహించి గిరిజనులు, గిరిజనేతరుల సమస్యను పరిష్కరించి 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా హక్కులు కల్పించామన్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల మండలాల్లోని 15 గ్రామాల్లో రీ-సర్వే ద్వారా 2,400 మంది రైతులకు 3,450ఎకరాలకు పట్టాలు ఇచ్చామన్నారు. ములుగు జిల్లా ముల్కాపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, అశ్వరావుపేట, దమ్మపేట, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలాల్లో ఈ రీసర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యలను పరిష్కరించి త్వరలోనే హక్కుదారులకు పాసు పుస్తకాలు అందిస్తామన్నారు.

దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త ఆశలు, ఆనందాలు నింపాలి

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్, (సామాన్యుడి అస్త్రం)


చెడుపై పంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి, ఈ పవిత్రమైన పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త ఆశలు, ఆనందాలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు నింపాలని దుర్గామాతను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి కృషి విజయవంతం కావాలని ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయదశమి మనలో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, ఐక్యతను పెంపొందిస్తూ సమాజంలో న్యాయం, సమానత్వం, సోదర భావం కొనసాగేలా చేయాలని అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.



హింసా రాజకీయాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

దావూద్ ఇబ్రహీంలా బెంగళూరు నుంచి అరాచకాలు నడిపిస్తున్నారని ఆరోపణ
గత స్థానిక ఎన్నికల్లో బలవంతపు ఏకగ్రీవాలు, దౌర్జన్యాలపై తీవ్ర విమర్శలు
నేరస్థులపై కఠిన చర్యలు తప్పవని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు

అమరావతి, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)



ఎక్కడున్నాడో తెలియకుండా దావూద్ ఇబ్రహీం తన మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తుంటాడని, ప్రస్తుతం గొడ్డలి పార్టీ అధ్యక్షుడు కూడా అదే తరహాలో బెంగళూరులో ఉంటూ రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, గొడ్డలి పార్టీ మాత్రం ఇప్పటికీ వినాశనానికే పనిచేస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. కొలంబియాకు చెందిన డ్రగ్ లార్డ్ పాబ్లో ఎస్కోబార్ మనస్తత్వం, గొడ్డలి పార్టీ అధ్యక్షుడి మనస్తత్వం ఒకటేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, ప్రస్తుత ఎన్నికల్లోనూ గొడ్డలి పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని అన్నారు. ఈ మేరకు కొన్ని వీడియోలను సీఎం మీడియాకు ప్రదర్శించారు. గొడ్డలి పార్టీ నేరస్థులను తయారు చేసే ఫ్యాక్టరీలా మారిపోయిందని, హింస ఆ పార్టీ డీఎన్ఏలోనే ఉందని ధ్వజమెత్తారు. "గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీలను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. పులివెందులలో కనీసం నామినేషన్ వేయనీయని పరిస్థితి కల్పించారు. కానీ నేడు కుప్పం, పిఠాపురం, పులివెందులలో కూడా వైసీపీ సహా అన్ని పార్టీలు స్వేచ్ఛగా నామినేషన్లు వేశాయి. ఇదే ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికి ఉన్న తేడా" అని చంద్రబాబు వివరించారు.గతంలో అధికార దుర్వినియోగంతో స్థానిక ఎన్నికల్లో అడ్డగోలుగా ఏకగ్రీవాలు చేయించుకున్నారని సీఎం ఆరోపించారు. వారి హయాంలో 24 శాతం ఎంపీటీసీ, 19 శాతం జెడ్పీటీసీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయని, అదే 2014లో తమ ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీ ఏకగ్రీవాలు 2 శాతం, జెడ్పీటీసీలు కేవలం 0.09 శాతంగానే ఉన్నాయని గణాంకాలతో సహా వివరించారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల ఇళ్లల్లో దొంగతనంగా మద్యం బాటిళ్లు పెట్టించి, వారిని అనర్హులుగా ప్రకటించేందుకు ప్రత్యేక చట్టం కూడా తెచ్చారని గుర్తుచేశారు.హింస ఏ రూపంలో ఉన్నా అభివృద్ధికి ఆటంకమని చంద్రబాబు అన్నారు. "ఫ్యాక్షనిజం కారణంగా రాయలసీమ 70 ఏళ్లు నష్టపోయింది. నక్సలిజం వల్ల ఎందరో మంచి నాయకులను కోల్పోయాం. నాడు నక్సలిజం వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని మేం పిలుపునిస్తే, సీతక్క వంటి వారు రాజకీయాల్లోకి వచ్చారు. హింసను నా జీవితంలో ఎప్పుడూ ప్రోత్సహించలేదు.. నా జీవితంలోనూ హింస లేదు.. కానీ నేరస్థులను, రౌడీలను చూసి పారిపోను. వారిని అణచివేస్తే కక్ష పెట్టుకుంటారని తెలుసు, కానీ ఆ బెదిరింపులకు భయపడను" అని స్పష్టం చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య చేసి ఆ నెపాన్ని తనపై నెట్టారని, ఇప్పుడు కూడా గొడ్డలి పార్టీ చేస్తున్న హింసకు తనను బాధ్యుణ్ణి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.రాబోయే 20 ఏళ్లు రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమని, అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడిగా ప్రజలకు వాస్తవాలు వివరించడం తన బాధ్యత అని చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేసేందుకు, హింసను అరికట్టేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు వేస్తే ట్రాక్టర్ తో దున్నేశారు..
ఇదేం పైశాచిక ఆనందం?: చంద్రబాబు



ఉండవల్లిలో చంద్రబాబు మీడియా సమావేశం
స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీపై చంద్రబాబు విమర్శలు
మెగా డీఎస్సీని అడ్డుకోవాలని వందల సార్లు కోర్టుకెళ్లారని ఆగ్రహం
55 సేవలపై ప్రజల అభిప్రాయం తీసుకుని జవాబుదారీతనం పెంచామని వెల్లడి
విధ్వంసంతో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించామని ఉద్ఘాటన

అమరావతి, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వం వేసిన రోడ్డును కొందరు ట్రాక్టర్‌తో దున్నేశారని, ఇది వారి పైశాచిక ఆనందానికి, ఉన్మాదానికి నిదర్శనమని తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉండవల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈరోజు టీవీలో చూశాను. మేం రోడ్లు వేస్తే, ఆ రోడ్డును ట్రాక్టర్‌తో దున్నేశారు. ఇది భరించలేక చేస్తున్నారా, లేక ఉన్మాదమో, పైశాచిక ఆనందమో నాకు అర్థం కావడం లేదు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఓవైపు తాము అభివృద్ధి, జవాబుదారీ పాలన అందిస్తుంటే, మరోవైపు కొందరు విధ్వంసానికే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం 55 రకాల సేవలను అందిస్తోందని, ఆర్టీసీ బస్సులు, ఆసుపత్రులు, అన్నా క్యాంటీన్లు, రేషన్ షాపుల వరకు ప్రతి సేవపైనా ప్రజల అభిప్రాయం తీసుకుంటున్నామని తెలిపారు. ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరించి, అధికారుల పనితీరును సమీక్షిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో అధికారుల ముందే వారి పనితీరుపై ప్రజల అభిప్రాయాలను చదివి వినిపిస్తూ, తప్పు చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నామని, ఇంతకంటే జవాబుదారీతనం ఎక్కడా ఉండదని స్పష్టం చేశారురాజకీయ విధ్వంసం కారణంగా కోల్పోయిన 'బ్రాండ్ ఏపీ'ని మళ్లీ పునరుద్ధరించి, పెట్టుబడులకు రాష్ట్రాని నంబర్ వన్ గమ్యస్థానంగా తీర్చిదిద్దామని చంద్రబాబు అన్నారు. గత రెండున్నర ఏళ్లలో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, ఇవి పూర్తయితే 20 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమానికి నాంది పలికామని, దీనివల్ల కరవు పరిస్థితుల్లోనూ నీటి సమస్య ఉండదని చెప్పారు.

రోడ్డును దున్నేసినందుకు సిగ్గుపడాలి: నారా లోకేశ్



పుల్లంపేట మండలంలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేశారని ఆరోపణ
వైసీపీ నేతలే ట్రాక్టర్‌తో రోడ్డును తవ్వేశారన్న మంత్రి నారా లోకేశ్
రూ.4.75 కోట్లతో నిర్మించిన రోడ్డు అని వెల్లడి
ఇది కక్షపూరిత చర్య అని, ప్రజలపై దాడి అని తీవ్ర ఆగ్రహం
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, పోలీసులకు విజ్ఞప్తి

అమరావతి, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో దారుణమైన ఘటన చోటుచేసుకుందని, వైసీపీ నాయకుల కక్షపూరిత చర్యలకు ఇది నిదర్శనమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ప్రజల కోసం రూ.4.75 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును, వేసిన నాలుగు రోజులకే వైసీపీ నేతలు ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. ఈ చర్య దిగ్భ్రాంతికరమని, సిగ్గుచేటని ఆయన అభివర్ణించారు.పుల్లంపేట మండలంలోని అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల ప్రజల సౌకర్యార్థం ఈ రోడ్డును నిర్మించామని లోకేశ్ తెలిపారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించి రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో గ్రామస్థులు సంతోషంగా ఉన్నారని, కానీ వారి ఆనందాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని అన్నారు. "ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం రాజకీయం అనిపించుకోదు. ఇది కచ్చితంగా ప్రజలపై జరిగిన అహంకారపూరిత దాడి. కక్ష సాధింపు చర్యలతో ప్రజాధనాన్ని ఇలా నాశనం చేయడం అత్యంత హేయమైన చర్య" అని లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఘటనపై తక్షణమే స్పందించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను, జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆయన కోరారు. ధ్వంసమైన రోడ్డును వీలైనంత త్వరగా పునరుద్ధరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అరాచక చర్యలను ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం నిందితులకు శిక్ష పడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.


అల్లూరి ఏజెన్సీలో 50 నుంచి 60 శాతం స్థానాల్లో పోటీ చేస్తాం: నాగబాబు

అరకులో జరిగిన జనసేన పార్టీ సమావేశంలో నాగబాబు కీలక వ్యాఖ్యలు
గిరిజన సమస్యల పరిష్కారంపై పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారన్న ఎమ్మెల్సీ
పాత్తుల చర్చల నేపథ్యంలో నాగబాబు వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం

అమరావతి, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

జనసేన పార్టీ ఎమ్మెల్సీ, ఏపీ గ్రీన్ సొసైటీ చైర్మన్ కొణిదెల నాగబాబు రాబోయే ఎన్నికల సీట్లపై కీలక వ్యాఖ్యలు చేశారు. అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలోని దాదాపు 50 నుంచి 60 శాతం సీట్లలో జనసేన పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అరకులో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగబాబు, పార్టీ శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ఏపీలో స్థానిక సమరం..
జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ ఇదే!



ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
మొత్తం 659 జెడ్పీటీసీ, 9829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు
అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ
జెడ్పీటీసీ అభ్యర్థికి రూ.8 లక్షలు, ఎంపీటీసీకి రూ.4 లక్షల ప్రచార ఖర్చు పరిమితి

అమరావతి, అక్టోబర్ 19(సామాన్యుడి అస్త్రం)

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జెడ్పీటీసీ) ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఈ నోటిఫికేషన్‌తో రాష్ట్రంలో మరోసారి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లయింది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జెడ్పీటీసీ స్థానాలకు, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎస్ఈసీ స్పష్టం చేశారు. వాస్తవానికి రాష్ట్రంలో 663 జెడ్పీటీసీలు, 9,859 ఎంపీటీసీలు ఉండగా, కొన్ని కారణాల వల్ల మిగిలిన స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. మొత్తంగా 10,488 స్థానాలకు ఈ ఎన్నికల ప్రక్రియ జరగనుంది. ఎన్నికల ప్రచార ఖర్చుపై కూడా కమిషన్ స్పష్టతనిచ్చింది. జెడ్పీటీసీ అభ్యర్థి గరిష్ఠంగా రూ.8 లక్షల వరకు, ఎంపీటీసీ అభ్యర్థి రూ.4 లక్షల వరకు ఖర్చు చేసుకోవచ్చని పునేఠా వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం 687 మందిని ఎంపీటీసీలకు, 28 మందిని జెడ్పీటీసీలకు రిటర్నింగ్ అధికారులు (ఆర్వో)గా నియమించినట్లు తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్ వివరాలు

ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఈ నెల అక్టోబర్ 21న రిటర్నింగ్ అధికారులు ఆయా స్థానాలకు ఎన్నికల ప్రకటన జారీ చేస్తారు. అదే రోజు ఓటర్ల జాబితాను కూడా ప్రదర్శిస్తారు.

నామినేషన్ల స్వీకరణ:

అక్టోబర్ 21వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అక్టోబర్ 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారు.

పరిశీలన, అప్పీళ్లు:

అక్టోబర్ 24న నామినేషన్ పత్రాలను పరిశీలిస్తారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అభ్యర్థులు అప్పీలు చేసుకునేందుకు అక్టోబర్ 25 వరకు గడువు ఉంటుంది. ఎంపీటీసీ అభ్యర్థులు ఆర్డీఓకు, జెడ్పీటీసీ అభ్యర్థులు జిల్లా కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవాల్సి ఉంటుంది. అక్టోబర్ 26న ఈ అప్పీళ్లపైతుది నిర్ణయం తీసుకుంటారు.

ఉపసంహరణ, తుది జాబితా:

అక్టోబర్ 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు.

పోలింగ్, లెక్కింపు:

నవంబర్ 3వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఏవైనా కారణాలతో పోలింగ్ నిలిచిపోతే, అవసరమైన చోట నవంబర్ 4న రీ-పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 5వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను వెల్లడిస్తారు.ఈ షెడ్యూల్ ప్రకటనతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

వర్కవుట్ తర్వాత ఏం తినాలి?.. ఖరీదైన పొడర్లు వద్దు

వ్యాయామం తర్వాత కండరాల మరమ్మతుకు, శక్తి పునరుద్ధరణకు పోషకాహారం కీలకం
ఖరీదైన ప్రొటీన్ షేక్‌లకు బదులు సాధారణ ఆహారమే మేలని నిపుణుల సూచన
ఆహారంలో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలంటున్న నిపుణులు
గుడ్లు, పనీర్, పప్పు, అన్నం, చికెన్ వంటివి తీసుకోవడం ఉత్తమం
శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి తగినన్ని నీళ్లు తాగడం ముఖ్యం



జిమ్‌లో గంటల తరబడి చెమటోడ్చిన తర్వాత ఏం తినాలనే సందేహం చాలామందిలో ఉంటుంది. కండరాల రికవరీకి, శక్తిని తిరిగి పొందడానికి ఖరీదైన ప్రొటీన్ షేక్‌లు, సప్లిమెంట్లు తప్పనిసరి అని చాలామంది భావిస్తుంటారు. అయితే, వాటి అవసరం ఏమాత్రం లేదని, ఇంట్లో లభించే సాధారణ, సమతుల్య ఆహారంతోనే చక్కటి ఫలితాలు సాధించవచ్చని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వ్యాయామం చేయడం వల్ల శరీరంపై ఒత్తిడి పడుతుంది. ఈ సమయంలో కండరాల్లోని ప్రొటీన్లు దెబ్బతింటాయి, శరీరంలోని శక్తి నిల్వలు (గ్లైకోజెన్) ఖర్చవుతాయి. వీటిని తిరిగి భర్తీ చేయడానికి సరైన పోషకాహారం చాలా ముఖ్యం.

కండరాల మరమ్మతు, పెరుగుదలకు ప్రొటీన్ అత్యంత కీలకం. ఇందుకోసం గుడ్లు, పనీర్, పెరుగు, చికెన్, చేపలు, టోఫు, పప్పుధాన్యాలు వంటివి ఆహారంలో చేర్చుకోవాలి. అలాగే, కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి కార్బోహైడ్రేట్లు అవసరం. అన్నం, రొట్టె, ఓట్స్, బంగాళాదుంపలు, అరటిపండ్లు వంటివి తీసుకోవడం ద్వారా గ్లైకోజెన్ నిల్వలను నింపుకోవచ్చు.

ఆహారం ఎలా ఉండాలి?

వర్కవుట్ తర్వాత ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలి.

అన్నం, పప్పు, కూరగాయలతో పాటు కాస్త పెరుగు

రొట్టెతో పాటు చికెన్ లేదా పప్పు కూర

గుడ్లు, హోల్‌మీల్ బ్రెడ్, ఏదైనా ఒక పండు


పనీర్ లేదా టోఫుతో చేసిన కూర, అన్నం

పెరుగులో పండ్లు, గింజలు కలుపుకుని తినడం

వీటితో పాటు వ్యాయామం తర్వాత నీళ్లు ఎక్కువగా తాగాలి. చెమట ద్వారా కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడం చాలా ముఖ్యం. ఆహారం ఎప్పుడు తినాలనే దానిపై కఠినమైన నియమాలేవీ లేవని, వర్కవుట్ ముగిసిన ఒకటి, రెండు గంటల వ్యవధిలో సమతుల్య ఆహారం తీసుకుంటే సరిపోతుందని డైటీషియన్లు చెబుతున్నారు.

పరుగులు వద్దు.. నెమ్మదిగా కదిలితే చాలు!

తై చీ పురాతన చైనా యుద్ధకళ ఇప్పుడు ఆరోగ్య సాధనగా మారిన తై చీ
శ్వాస, కదలికల సమన్వయమే దీని ప్రత్యేకత
కీళ్లపై తక్కువ ఒత్తిడి
భారత్‌లో తై చీ వాకింగ్ ట్రెండ్



ఉదయం పార్కులోకి వెళ్లగానే వేగంగా నడిచేవాళ్లు, పరుగులు తీసేవాళ్లు కనిపించడం సహజం. కానీ ఇప్పుడు అదే పార్కుల్లో కొందరు మాత్రం చాలా నెమ్మదిగా కదులుతూ కనిపిస్తున్నారు. చేతులు గాల్లో అలలలా కదులుతుంటాయి. అడుగులు సుతారంగా పడుతుంటాయి. శ్వాసకు తగ్గట్టుగా శరీరం కదులుతుంది. చూస్తే యోగా చేస్తున్నారేమో అనిపిస్తుంది.కానీ అది తై చీ. ఒకప్పుడు యుద్ధకళగా ఉన్న ఈ పురాతన సాధన ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకునే సులభమైన వ్యాయామంగా మారింది. ముఖ్యంగా కీళ్లపై ఎక్కువ ఒత్తిడి లేకపోవడంతో వృద్ధుల్లోనూ దీనికి ఆదరణ పెరుగుతోంది.

తై చీ అంటే ఏంటి?

తై చీ చైనాలో పుట్టిన పురాతన యుద్ధకళ. కాలక్రమంలో ఇది పోరాట విద్య నుంచి ఆరోగ్య సాధనగా రూపాంతరం చెందింది. ఇందులో వేగం కంటే శరీర కదలికలు, శ్వాస, ఏకాగ్రతకు ప్రాధాన్యం ఉంటుంది. ఒక భంగిమ నుంచి మరో భంగిమకు శరీరాన్ని నెమ్మదిగా, సాఫీగా మార్చుకుంటూ సాధన చేస్తారు. శరీర బరువును ఒక కాలు నుంచి మరో కాలుకు మెల్లగా మార్చడం ఇందులో ముఖ్యమైన భాగం.తై చీలోని కదలికలు గుర్రం, పాము, సింహం వంటి జంతువుల సహజ భంగిమలను పోలి ఉంటాయి. లోతైన శ్వాసతో శరీర కదలికలను సమన్వయం చేస్తారు. అందుకే ఇది శరీరంతో పాటు మనసుపైనా దృష్టి పెట్టే సాధనగా చెబుతారు.

కీళ్లపై ఒత్తిడి తక్కువ

తై చీ ప్రత్యేకత దాని నెమ్మదైన కదలికల్లోనే ఉంది. తీవ్రమైన వ్యాయామాల్లా ఒక్కసారిగా శరీరంపై భారం పడదు. కీళ్లపై ఒత్తిడి తక్కువగా ఉండటంతో వృద్ధులు కూడా సులభంగా సాధన చేయగలరు. కదలికలు, సమతుల్యత, శరీర సమన్వయం మెరుగుపడేందుకు ఇది ఉపయోగపడుతుంది. క్రమంగా సాధన చేస్తే శరీర భంగిమపై అవగాహన పెరుగుతుంది.

శ్వాసతో మనసుకు ప్రశాంతత

తై చీలో కదలికకు శ్వాసను జోడించడం ముఖ్యమైన విషయం. శ్వాసను గమనిస్తూ నెమ్మదిగా కదలడం వల్ల మనసు ఒకే విషయంపై నిలబడేలా సాధన అవుతుంది. ఒత్తిడి తగ్గించుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. బిగుసుకుపోయిన కండరాలను సడలించడంతో శరీరం తేలికగా అనిపిస్తుంది. ప్రశాంతమైన మనసు, శరీరంపై ఎక్కువ అవగాహన కలగడం దీని మరో ప్రత్యేకత.

భారత్‌లో ఎందుకు వైరల్?

ఇటీవల పార్కులు, సోషల్ మీడియాల్లో తై చీ వాకింగ్ ఎక్కువగా కనిపిస్తోంది. అధిక తీవ్రతతో చేసే వ్యాయామాలు, ఎక్కువ దూరం వేగంగా నడవడం కష్టంగా అనిపించే వారికి ఇది ప్రత్యామ్నాయంగా మారుతోంది. ముఖ్యంగా వయసు పెరిగిన తర్వాత చురుగ్గా ఉండాలనుకునేవారు తై చీ వైపు మొగ్గు చూపుతున్నారు. తక్కువ తీవ్రతతో చేయగలగడం, ప్రత్యేక పరికరాలు అవసరం లేకపోవడం కూడా దీని ఆదరణకు కారణం.దీన్ని చాలామంది 'చైనీస్ యోగా'గా పిలుస్తున్నారు. అయితే యోగా, తై చీ వేర్వేరు సంప్రదాయాలు. రెండింటిలోనూ శ్వాస, శరీరం, మనసు మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఉండటం వల్ల కొంత పోలిక కనిపిస్తుంది.

భారతీయ సంప్రదాయంతో పోలిక ఏంటి?

భారత్‌లో ప్రాచీన కాలం నుంచి మార్షల్ ఆర్ట్స్, శరీర సాధనలకు ప్రత్యేక స్థానం ఉంది. కేరళకు చెందిన మైపయట్టు వంటి సంప్రదాయాల్లోనూ శరీర కదలికలు, శ్వాస, సమతుల్యతకు ప్రాధాన్యం ఉంటుంది. అందుకే తై చీ సాధనలోని కొన్ని అంశాలు భారతీయ శారీరక సాధనలను గుర్తుకు తెస్తాయి. ఇటీవల భారత్‌లో తై చీపై ఆసక్తి పెరగడంతో వర్క్‌షాపులు కూడా జరుగుతున్నాయి.

వయసుతో సంబంధం లేని సాధన

శరీరాన్ని అలసిపోయేలా కాకుండా.. అర్థం చేసుకునేలా చేయడమే తై చీ ప్రత్యేకత. కదలికలు నెమ్మదిగా సాగుతాయి. శ్వాస సాఫీగా కొనసాగుతుంది. శరీరం, మనసు ఒకే లయలోకి వచ్చేలా సాధన సాగుతుంది. అందుకే రోజువారీ ఒత్తిడిలో కాస్త ప్రశాంతత కోరుకునేవారి నుంచి వయసు పైబడిన వారి వరకు తై చీ ఆకట్టుకుంటోంది. వేగమే ఆరోగ్యం అనే రోజుల్లో.. నెమ్మదిగా కదలడమే కొత్త వెల్‌నెస్ ట్రెండ్‌గా మారుతోంది.

డీకాఫ్‌తో జ్ఞాపకశక్తి, కెఫిన్‌తో ఆందోళన మాయం!



కాఫీ ప్రియులకు శుభవార్త. మీరు తాగేది కెఫిన్ ఉన్న కాఫీ అయినా, లేని డీకాఫినేటెడ్ (డీకాఫ్) కాఫీ అయినా ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. అయితే, ఈ రెండు రకాల కాఫీలూ వేర్వేరు ప్రయోజనాలను అందిస్తాయని ఐర్లాండ్‌కు చెందిన పరిశోధకులు గుర్తించారు. డీకాఫ్ కాఫీ తాగడం వల్ల జ్ఞాపకశక్తి, అభ్యసన సామర్థ్యం మెరుగుపడగా, కెఫిన్‌తో కూడిన కాఫీ ఆందోళనను తగ్గించి, అప్రమత్తతను పెంచుతుందని తేలింది.ఐర్లాండ్‌లోని యూనివర్సిటీ కాలేజ్ కార్క్‌కు చెందిన ఏపీసీ మైక్రోబయోమ్ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలు ప్రముఖ సైన్స్ జర్నల్ 'నేచర్ కమ్యూనికేషన్స్'లో ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధనలో భాగంగా రోజూ మూడు నుంచి ఐదు కప్పుల కాఫీ తాగే అలవాటున్న 62 మందిని ఎంపిక చేసుకున్నారు. ముందుగా వారిని రెండు వారాల పాటు కాఫీకి పూర్తిగా దూరంగా ఉంచారు. ఆ తర్వాత వారిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి కెఫిన్ ఉన్న కాఫీని, మరో బృందానికి డీకాఫ్ కాఫీని ఇచ్చారుఆసక్తికరంగా రెండు గ్రూపుల వారూ కాఫీ తాగడం తిరిగి ప్రారంభించాక తమలో ఒత్తిడి, డిప్రెషన్, ఆవేశపూరిత ప్రవర్తన తగ్గినట్లు తెలిపారు. దీనిని బట్టి కాఫీ వల్ల కలిగే కొన్ని మానసిక ప్రయోజనాలు కేవలం కెఫిన్‌పైనే ఆధారపడి ఉండవని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ముఖ్యంగా డీకాఫ్ కాఫీ తాగిన వారిలో జ్ఞాపకశక్తి గణనీయంగా మెరుగుపడినట్లు గమనించారు. మరోవైపు, కెఫిన్ కాఫీ తాగిన వారిలో ఆందోళన స్థాయిలు తగ్గడంతో పాటు, చురుకుదనం, ఏకాగ్రత పెరిగాయి.కాఫీ తాగే వారి పేగుల్లోని కొన్ని రకాల బ్యాక్టీరియాలో మార్పులు చోటుచేసుకున్నాయని కూడా ఈ అధ్యయనం గుర్తించింది. ఈ పరిశోధన ప్రధాన రచయిత ప్రొఫెసర్ జాన్ క్రయాన్ మాట్లాడుతూ.. "కాఫీలోని అంశాలు పేగుల్లోని సూక్ష్మజీవులతో చర్య జరపడం ద్వారా మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. కెఫిన్ ఉన్నా లేకున్నా కాఫీలోని పాలిఫెనాల్స్ వంటి ఇతర సమ్మేళనాలు కూడా ఆరోగ్యానికి విభిన్న రీతుల్లో మేలు చేస్తాయని ఈ ఫలితాలు చూపిస్తున్నాయి" అని వివరించారు. మొత్తంగా ఈ అధ్యయనం కాఫీకి, పేగు-మెదడు అనుసంధానానికి మధ్య ఉన్న సంబంధాన్ని స్పష్టం చేస్తూ కొత్త విషయాలను వెలుగులోకి తెచ్చింది.

కివీ పండును ఇలా తింటేనే పూర్తి పోషకాలు లభిస్తాయట!



కివీని తొక్కతో తింటేనే ఫైబర్ ఎక్కువగా లభిస్తుందంటున్న నిపుణులు
పచ్చి కివీ తొక్కలో పుష్కలంగా యాంటీఆక్సిడెంట్లు
తొక్కపై వెంట్రుకల్లాంటివి ఉంటే టవల్‌తో రుద్దితే మేలు
గోల్డెన్ కివీ తొక్క తినడానికి మరింత సులభం
రోజుకు రెండు కివీలు జీర్ణక్రియకు ఉపయోగపడొచ్చని సూచన

పచ్చగా.. జ్యూసీగా ఉండే కివీ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చాలామందికి తెలుసు. అయితే కివీని ఎలా తింటున్నారు? తొక్క తీసేసి లోపలి గుజ్జు మాత్రమే తింటున్నారా? అలా చేస్తే కివీలో ఉండే కొన్ని ముఖ్యమైన పోషకాలను కోల్పోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కివీని ఎంచుకోవడం దగ్గరి నుంచి తినే విధానం వరకు కొన్ని చిన్న మార్పులు చేస్తే మరిన్ని ప్రయోజనాలు పొందొచ్చని సూచిస్తున్నారు.

పచ్చి కివీని తొక్కతోనే తినొచ్చా?

పచ్చి కివీపై చిన్న చిన్న వెంట్రుకల్లాంటి పొర ఉంటుంది. అందుకే చాలామంది తొక్క తీసేసి తింటారు. కానీ తొక్కతో కలిపి తింటే ఫైబర్ ఎక్కువగా లభిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, పాలీఫినాల్స్ కూడా అధికంగా అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియకు ఇది ఉపయోగపడొచ్చు. మలబద్ధకం సమస్య ఉన్నవారికి మల విసర్జన సక్రమంగా ఉండటంలోనూ సహాయపడే అవకాశం ఉంది.

పొర నచ్చకపోతే ఇలా చేయండి

కివీ తొక్కపై ఉండే వెంట్రుకలు తినడం ఇబ్బందిగా అనిపిస్తే ముందుగా పండును నీటితో బాగా కడగాలి. తర్వాత శుభ్రమైన కిచెన్ టవల్‌తో మెల్లగా రుద్దాలి. దీంతో బయట ఉండే అదనపు వెంట్రుకలు కొంతవరకు తొలగిపోతాయి. ఆ తర్వాత పలుచని ముక్కలుగా కోసుకుని తొక్కతోనే తినొచ్చు.

గోల్డెన్ కివీ అయితే మరింత సులభం

గోల్డెన్ కివీ తొక్క పచ్చి కివీతో పోలిస్తే పలుచగా, మెత్తగా ఉంటుంది. దీనిపై వెంట్రుకలు కూడా దాదాపు ఉండవు. అందుకే తొక్కతోనే తినడం సులభం. తొక్కతో తింటే కేవలం గుజ్జు తినడంతో పోలిస్తే ఫైబర్, విటమిన్-ఈ, ఫోలేట్ ఎక్కువగా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

రోజుకు ఎన్ని కివీలు తినాలి?

రోజుకు రెండు కివీలు తినడం జీర్ణవ్యవస్థకు ఉపయోగపడొచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు రోజుకు రెండు కివీలు తీసుకున్నవారిపై జరిగిన ఓ అధ్యయనంలో మల విసర్జన మరింత సక్రమంగా జరిగినట్లు గుర్తించారు. మల విసర్జన సులభంగా ఉండటంతో పాటు జీర్ణక్రియకు సంబంధించిన అసౌకర్యం కూడా తగ్గినట్లు అధ్యయనంలో పాల్గొన్నవారు తెలిపారు.

కివీకి ఫైబర్‌తో పాటు మరో ప్రత్యేకత


కివీలో కరిగే ఫైబర్‌తో పాటు ప్రీబయోటిక్ ఫైబర్ కూడా ఉంటుంది. ఇది పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేస్తుంది. దీంతో పేగుల ఆరోగ్యానికి మద్దతు లభించొచ్చు. సాధారణ ఫైబర్ సప్లిమెంట్లు ప్రధానంగా మలానికి పరిమాణాన్ని పెంచేలా పనిచేస్తే.. కివీలో ఉండే వివిధ రకాల ఫైబర్ పేగుల పనితీరుకు మరింత విస్తృతంగా తోడ్పడే అవకాశం ఉంది.అయితే ప్రతి ఒక్కరి జీర్ణవ్యవస్థ ఒకేలా స్పందించదు. కివీ తిన్న తర్వాత అసౌకర్యం, అలర్జీ వంటి సమస్యలు కనిపిస్తే తినడం ఆపి వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

కళ్లలో కనిపించే ఈ మార్పులు గుండెపోటుకు సంకేతాలా?

కళ్లు మనకు ప్రపంచాన్ని చూపించడమే కాదు.. మన శరీరంలో దాగి ఉన్న అనారోగ్య సమస్యల గురించి కూడా ముందస్తు సంకేతాలు ఇస్తాయి. ముఖ్యంగా గుండెకు ముప్పు పొంచి ఉందా? రక్తనాళాల్లో ఏవైనా మార్పులు చోటుచేసుకుంటున్నాయా? వంటి విషయాలను కంటి వెనుక భాగంలో ఉండే రెటీనా ద్వారా గుర్తించే అవకాశం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. సాధారణ కంటి పరీక్షల్లోనే గుండె జబ్బుల ముప్పును అంచనా వేసే సరికొత్త విధానాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. మరి కంటిలో కనిపించే మార్పులకు, గుండె ఆరోగ్యానికి సంబంధం ఏంటి? రెటీనా పరీక్ష గుండెపోటు ముప్పును ఎలా పసిగడుతుంది?

కంటితోనే రక్తనాళాల పరిశీలన

మన శరీరంలో రక్తనాళాలను ఎలాంటి శస్త్రచికిత్స లేకుండా నేరుగా పరిశీలించగలిగే అరుదైన భాగం రెటీనా. కంటి వెనుక ఉండే ఈ పొరలో అతి చిన్న రక్తనాళాలు ఉంటాయి. అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, ఇన్‌ఫ్లమేషన్ వంటి సమస్యలు రక్తనాళాలపై ప్రభావం చూపినప్పుడు రెటీనాలోనూ మార్పులు కనిపిస్తాయి. అందుకే కంటి పరీక్షలు కేవలం చూపు సమస్యలకే పరిమితం కాకుండా, శరీరంలోని రక్తనాళాల ఆరోగ్యాన్ని అంచనా వేయడంలోనూ ఉపయోగపడతాయని నిపుణులు వివరిస్తున్నారు.



మరో మహాగాయని బయోపిక్?

భారతరత్న ఎమ్మెస్ సుబ్బలక్ష్మి బయోపిక్ తెరకెక్కనుండటం.. ఆ దిగ్గజ గాయని పాత్రను రష్మిక మందన్న పోషించనుండటం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో.. తాజాగా మరో మహాగాయని కథ కూడా వెండితెరపై దృశ్యమానం కానున్నదంటూ ఓ వార్త సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తున్నది.భారతరత్న ఎమ్మెస్ సుబ్బలక్ష్మి బయోపిక్ తెరకెక్కనుండటం.. ఆ దిగ్గజ గాయని పాత్రను రష్మిక మందన్న పోషించనుండటం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో.. తాజాగా మరో మహాగాయని కథ కూడా వెండితెరపై దృశ్యమానం కానున్నదంటూ ఓ వార్త సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తున్నది. భారతీయ సినీసంగీతానికి తన గాత్రంతో సొగబులద్దిన గాన కోకిల పి.సుశీల బయోపిక్‌ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయనేది ఆ వార్త సారాంశం. లెంజెడరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారట.సుశీలమ్మ కుటుంబంతో ఏఆర్ రెహమాన్‌కి మంచి అనుబంధం ఉన్నదని, పైగా సుశీలమ్మ పాటకు రెహ్మాన్ వీరాభిమాని కావడంతో ఆయనే స్వయంగా ఈ సినిమాను నిర్మించేందుకు సిద్ధమయ్యారని వినికిడి. ఇక సుశీలమ్మగా ఎవరు నటిస్తారు? అనే విషయానికొస్తే.. దక్షిణాదిన మంచి గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటి రుక్మిణి వసంత్‌ను ఆ పాత్రకు ఎంపికచేశారనే ప్రచారం జరుగుతున్నది. సుశీలమ్మ ఆహార్యం, అమాయకత్వంతో కూడిన ఆమె సహజమైన రూపానికి రుక్మిణి సరైన ఛాయిస్ అంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు. ఈ వార్తలో నిజమెంతుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



అభిషేక్‌తో పెళ్లికి ముందు.. తనకు కాబోయే వాడు ఎలా ఉండాలో చెప్పిన ఐష్



బాలీవుడ్ అగ్రనటి ఐశ్వర్య రాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్‌ను వివాహం చేసుకోకముందు ఓ ఇంటర్వ్యూలో తనకు కాబోయే జీవిత భాగస్వామిలో ఉండాల్సిన లక్షణాల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించింది. సీనియర్ నటి ఫరీదా జలాల్‌తో అప్పట్లో జరిగిన ఈ సంభాషణ తాలూకు వివరాలు తాజాగా మరోసారి వెలుగులోకి వచ్చాయి. ఈ ఇంటర్వ్యూలో ఐశ్వర్య తన మనసులోని మాటలను పంచుకుంది.తనకు కాబోయే వ్యక్తి సున్నిత మనస్కుడై ఉండటంతో పాటు, మంచి హాస్య చతురతను కలిగి ఉండాలని ఐశ్వర్య పేర్కొంది. తనను తాను చూసి నవ్వుకోగల చమత్కారం ఉండాలని ఆమె అభిప్రాయపడింది. “అతను ఇతరులను గౌరవిస్తూనే, తనను తాను గౌరవించుకోవాలి. ఎలాంటి సంక్లిష్టతలు లేని, ఇతరులను తప్పుగా అంచనా వేయని (జడ్జ్‌మెంట్ చేయని) వ్యక్తి అయి ఉండాలి. మనుషులను ఉన్నది ఉన్నట్లుగా అర్థం చేసుకోగలగాలి” అని ఆమె వివరించింది.

‘మాస్టర్ చెఫ్’ హోస్ట్‌గా సమంత..

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సరికొత్త అవతారమెత్తింది. ‘సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం’ అనే వంటల రియాలిటీ షోకు ఆమె వ్యాఖ్యాతగా (హోస్ట్‌గా) వ్యవహరిస్తుంది. ఈ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ షోతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని ఆమె గుర్తుచేసుకుంది.ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ.. “ఇది నాకు చాలా ప్రత్యేకమైన క్షణం. చిన్నప్పుడు మా ఇంట్లో ‘మాస్టర్ చెఫ్’ ఒక ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది. నేను, మా అమ్మ కలిసి ఈ షో చూసేవాళ్లం.



‘జైలర్-2’ చూసిన మోహన్ బాబు..



టాలీవుడ్ సీనియర్ నటుడు, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ మధ్య ఉన్న స్నేహబంధం గురించి సినీ పరిశ్రమలో అందరికీ తెలిసిందే. దశాబ్దాలుగా వారిద్దరూ మంచి మిత్రులుగా కొనసాగుతున్నారు. తాజాగా, తన ప్రాణ స్నేహితుడు నటించిన ‘జైలర్-2’ చిత్రాన్ని మోహన్ బాబు థియేటర్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పెట్టిన ఒక సోషల్ మీడియా పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.తన పెద్ద కోడలు విరానికా మంచుతో కలిసి ‘జైలర్-2’ సినిమా చూసినట్లు మోహన్ బాబు స్వయంగా వెల్లడించారు. థియేటర్‌లో తాము కూర్చుని ఉన్న ఫొటోను పంచుకుంటూ, “నా రెండో కుమార్తె విరానికాతో కలిసి ‘జైలర్-2’ చూస్తున్నాను” అని క్యాప్షన్ జోడించారు.

‘ఆశ’ (జీ 5) మూవీ రివ్యూ!

మలయాళం దర్శకులు థ్రిల్లర్ జోనర్ కి సంబంధించిన కథలను తెరకెక్కించడంలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. అందువలన థ్రిల్లర్ సినిమాలను చూడటానికి ఓటీటీ ప్రేక్షకులు ఎక్కువ ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. అలా మలయాళంలో రూపొందిన సినిమానే ‘ఆశ’. ఊర్వశి – జోజు జార్జ్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, సెప్టెంబర్ 11వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ నెల 16వ తేదీ నుంచి ఈ సినిమా ‘జీ 5’లో తెలుగులోనూ అందుబాటులోకి వచ్చింది. ఆశ (ఊర్వశి) నది వయసు దాటిన మహిళ. ఆమె సిటీకి దూరంగా నర్సరీ నడుపుతూ ఉంటుంది.. ఆమెకి ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు అనిత(లక్ష్మీమీనన్) ఆమె భర్త ‘దుబాయ్’లో ఉంటూ ఉంటారు. చిన్న కూతురు ‘అనఘ’ (ఐశ్వర్య లక్ష్మి)తో కలిసి ఆశ నివసిస్తూ ఉంటుంది. ఆశ భర్త చనిపోయి చాలాకాలమే అవుతూ ఉంటుంది. ఆమె సంతోష్ (విజయ రాఘవన్) పట్ల అభిమానం చూపుతుండటం అనఘ గ్రహిస్తుంది. వాళ్లిద్దరికీ పెళ్లి చేస్తే బాగుంటుందని భావిస్తుంది. ఆశకి కోపం .. అసహనం .. తొందరపాటు ఎక్కువ. ఆమె ఎవరేం చెపుతున్నా వినిపించుకోదు. తనకి తోచిన పని చేయడమే ఆమెకి అలవాటు. ఈ విషయంలో తల్లిని



నియంత్రించలేక అనఘ నానాపాట్లు పడుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఒక రాత్రివేళ ‘ఆశ’ డ్రైవింగ్ కారణంగా జీమోన్ (జోజు జార్జ్)జీప్ కి యాక్సిడెంట్ అవుతుంది. అతనితో పాటు అతని అసిస్టెంట్ ‘ఆసిఫ్’ గాయపడతారు. ఆశ వల్లనే తమ జీప్ డామేజ్ అయిందని వాళ్లు ఎంతగా చెబుతున్నా వినిపించుకోకుండా కేస్ ఫైల్ చేస్తారు.ఆ తరువాత ఒక రోజున అనఘ ప్రమాదానికి లోనవుతుంది. స్పృహలో లేని ఆమెను జీమోన్ .. ఆసిఫ్ హాస్పిటల్లో చేరుస్తారు. అనఘ గాయపడటానికి ముందు ఆమెపై లైంగిక దాడి జరిగినట్టుగా ఆశ భావిస్తుంది. జీమోన్ .. ఆసిఫ్ ప్లంబర్ పని చేస్తారని తెలిసిన ఆమె, వాళ్లిద్దరినీ తన కొత్త ఇంటి నిర్మాణం కోసం పిలుస్తుంది.

కాల్పుల కేసు: రైల్లో నిందితుల అరెస్ట్



తనను లక్ష్యంగా చేసుకుని నిన్న జరిగిన కాల్పుల ఘటనపై బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ స్పందించారు. అసలు తనను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారో అర్థం కావడం లేదని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఈ కేసుకు సంబంధించి నిందితులను రాజస్థాన్ పోలీసులు వేగంగా అరెస్ట్ చేయగా, మరోవైపు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే స్వయంగా టైగర్‌ను కలిసి భద్రతపై భరోసా ఇచ్చారు.ఆదివారం రాత్రి ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో టైగర్ ష్రాఫ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు ఎవరితోనూ శత్రుత్వం లేదని, గతంలో ఎలాంటి బెదిరింపులు రాలేదని స్పష్టం చేశారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో గానీ, సల్మాన్ ఖాన్‌కు సంబంధించిన వివాదాలతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తేల్చిచెప్పారు. టైగర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని షిండే హామీ ఇచ్చారు. టైగర్‌కు వ్యక్తిగత భద్రతతో పాటు, ఆయన నివాసం వద్ద పోలీసు పహారాను పెంచుతామని భరోసా ఇచ్చారు.సాధారణంగా వారాంతాల్లో ఫుట్‌బాల్ ఆడిన తర్వాత అభిమానులతో కలిసి ఫోటోలు దిగడం తనకు అలవాటని, అయితే ఆదివారం నాడు తీవ్ర అలసట కారణంగా నేరుగా ఇంటికి వెళ్లిపోయానని టైగర్ తెలిపారు. ఆ నిర్ణయమే తనను పెను ప్రమాదం నుంచి కాపాడి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.